



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం, నవంబర్ 3, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## మార్చండి.. మా కులాన్నీ చేర్చండి

::: బీసీ కమిషన్‌కు వినతుల వెల్లువ

## హెూటళ్లను బట్టి ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు

ప్రభుత్వం యోచన.. కసరత్తు మొదలు

రాష్ట్రంలో హెూటళ్ల వివరాల సేకరణ

లెక్క తేలాక ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల భర్తీ



## ఇనుప ర్యాక్‌ల మంచం మీద పడి.. ఐదో తరగతి విద్యార్థి మృతి

# ఫోర్త్‌సిటీకి మెట్రో

రూ.8,000 కోట్లతో 40 కిలోమీటర్ల నిర్మాణం

రెండోదశ మెట్రోకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం

రూ. 24,269 కోట్లతో పరిపాలన అనుమతులు

ఐదు కారిడార్లు.. 76.4 కిలోమీటర్లు

ఆరో కారిడార్‌గా ఫోర్త్‌సిటీకి మెట్రో కనెక్టివిటీ

మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.32,237 కోట్లు

కేంద్రంతో కలిసి జాయింట్ వెంచర్ ప్రాజెక్టు



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రోరైలు రెండోదశ పనులకు ప్రభుత్వం పరిపాలన ఆమోదం తెలిపింది. రెండోదశ ప్రాజెక్టులో భాగంగా రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కిలోమీటర్ల మేర ఐదు కారిడార్లను నిర్మించనున్నారు. పార్ట్-బీలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీ (స్కిల్స్ యూనివర్సిటీ)వరకు ఆరో కారిడార్‌ను నిర్మించనున్నారు. దీనికి రూ.8 వేల కోట్ల వరకు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. దీనికి సంబంధించిన అలైన్‌మెంట్, నిర్మాణ వ్యయం ఇతర అంశాలపై సర్వే జరుగుతోంది. ఈ మేరకు పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రెండోదశ మెట్రో ప్రాజెక్టును దేశంలోని ఇతర నగరాల తరహాలో కేంద్ర ప్రభుత్వంతో కలిసి 50:50 జాయింట్ వెంచర్ (జేవీ)గా నిర్మించాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రస్తుతం నడుస్తున్న 69 కిలోమీటర్ల

(మిగతా 2వ పేజీలో)



# పక్షం రోజుల్లో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

5న లేదా 6న ప్రక్రియ

ప్రారంభిస్తాం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రాజకీయ జోక్యం లేకుండా యాప్ ద్వారా ఎంపిక

ఇంటి పునాదుల నుంచి

పూర్తయ్యేదాకా దశలవారీగా సొమ్ము విడుదల

అవసరమైతే కేంద్ర ప్రభుత్వ పెద్దల ఫొటోలు పెడతామని వెల్లడి

ఈ టర్మ్ అంతా రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని వ్యాఖ్య

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల పథకానికి లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని ఈ నెల ఐదు, ఆరు తేదీల్లో ప్రారంభించి పక్షం రోజుల్లో పూర్తి చేస్తామని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రత్యేక యాప్ ద్వారా జరుగుతుందని, ఎంపికలో రాజకీయ జోక్యం ఏమాత్రం ఉండదని చెప్పారు. నిరుపేదలకు సొంతింటి వసతి కల్పించడం లక్ష్యంగా ముందుకుసాగుతున్నామని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం సచివాలయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిటే మంజూరు చేస్తాం. 400 చదరపు అడుగుల విస్తీర్ణానికి తగ్గకుండా ఇళ్లను

(మిగతా 2వ పేజీలో)

# జగన్.. 'ఆంధ్రా ఎస్కోబార్'

వైట్‌హౌసలోనూ ఇలాంటి కారిడార్ ఉండదు

జగన్ మనసు అర్థం కావడం లేదు

ఎప్పటికీ తానే రాజు.. చక్రవర్తి అనుకున్నారా?

దొంగలకు ఇంత ఇన్నోవేషన్ ఎక్కడిది?

నిబంధనల బేఖాతరు.. పర్యావరణ విధ్వంసం

ప్యాలెసను వీడియో తీసి ప్రజల్లో చర్చకు పెడతాం

ప్యాలెస్ సందర్శనకు ప్రజలకూ అవకాశం ఇస్తాం

వారి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే భవనాన్ని

దేనికి వాడుకోవాలో నిర్ణయిస్తాం: సీఎం

అధికారులు, మీడియాతో కలిసి ప్యాలెస్ సందర్శన

రాజరికాన్ని తలపిస్తుండడాన్ని చూసి విస్మయం



విశాఖపట్నం, నవంబరు 2 : విశాఖలో రుషికొండ ప్యాలెసను చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో నిబంధనలను ఇంతగా ఉల్లంఘించగలరా అని ఆశ్చర్యం, ఉద్వేగం కలుగుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారం అడ్డం పెట్టుకుని చేసిన విధ్వంసం, బరితెగింపుపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం ఆయన రుషికొండపై ప్యాలెసను సందర్శించారు. నాలుగు బ్లాక్‌లను నిశితంగా పరిశీలించారు. ప్యాలెస్ బ్లూప్రింట్‌తోపాటు వైశాల్యం, ఒక్కో బ్లాక్‌లో నిర్మాణాల ప్రత్యేకతలు, ఇంటీరియర్, ఫ్లోరింగ్, సీలింగ్ ఫ్యాన్లు, బాత్‌టబ్‌లు, ఇతర సౌకర్యాల గురించి ఏపీఐఐసీ వైస్ చైర్మన్ అభిషిత్ కిషోర్, పర్యాటక శాఖ కార్యదర్శి వినయ్‌చంద్.... చంద్రబాబుకు వివరించారు. విజయనగర బ్లాక్‌లోని

(మిగతా 2వ పేజీలో)



# 5న రాష్ట్రానికి రాహుల్

కుల గణనపై సమావేశానికి హాజరు

ఖర్గే కూడా పాల్గొనే అవకాశం

6 లేదా 7న అఖిలపక్ష సమావేశం

హైదరాబాద్, నవంబరు 2 : ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఈనెల 5న రాష్ట్రానికి రానున్నారని, బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో కుల గణనపై మేధావులు, పౌర హక్కు లు, విద్యార్థి, కుల సంఘాల నేతలతో జరిగే సమావేశంలో పాల్గొననున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. తాను, సీఎం రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకే ఆయన వస్తున్నారన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేనూ ఆహ్వానించామని, సమయం దొరికితే సమావేశంలో ఆయన కూడా పాల్గొనే ఆస్కారం ఉందని తెలిపారు. ఆ సమావేశంలో కుల గణనకు సంబంధించి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని

(మిగతా 2వ పేజీలో)

# మోదీజీ.. మీవన్నీ అపోహలు, అవాస్తవాలే

ఎవరూ చేయనట్లు రైతుల్ని రుణ విముక్తుల్ని చేశాం

25 రోజుల్లోనే రూ.18 వేల కోట్లు జమ చేశాం

22,22,365 మంది రైతులకు ఇప్పుడు రుణాల్లేవ్

అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే

రూ.10 లక్షల వైద్యం.. మహిళలకు ఉచిత బస్సు

ఉచిత విద్యుత్తు, గ్యాస్ సిలిండర్లతో వారు హ్యాపీ

11 నెలల్లోనే 50 వేలకుపైగా ఉద్యోగాల భర్తీ

మెస్, కాస్మెటిక్ చార్జీలను 40% పైగా పెంచాం

మా హయాంలో ఇంచు చెరువు కూడా కబ్జా కాలే

ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్

హైదరాబాద్, నవంబరు 2 : "అధికారంలోకి వచ్చి ఏడాది కూడా కాకుండానే దేశంలో ఇప్పటి వరకూ ఎవరూ చేయని విధంగా రుణ మాఫీ ప్రక్రియను రాష్ట్ర స్థాయిలో అమలు చేశాం. రైతును రాజును చేశాం. రాష్ట్రంలో 22,22,365 మంది రైతులు ఇప్పుడు రుణ విముక్తులయ్యారు. రూ.2 లక్షల వరకూ వారి పేరిట ఉన్న అన్ని రుణాలనూ మాఫీ చేశాం. కేవలం 25 రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.18 వేల కోట్లకుపైగా జమ చేశాం" అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణ, తన



సర్కారుకు సంబంధించి ఆయన అపోహలు, అవాస్తవాలతో ప్రకటన చేశారని తప్పుబట్టారు. గత డిసెంబరు 7న కాంగ్రెస్ అధికారం చేపట్టగానే, పదేళ్ల బీఆర్ఎస్ చీకటి పాలన నుంచి విముక్తి కలిగిందని రాష్ట్ర ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లి విరిశాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో నెలకొన్న నిరాశా నిస్పృహలు, చీకటిని తమ 11 నెలల పాలనలో పారదోలామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉదయించే సూర్యుడిలా తెలంగాణ రాష్ట్రం పురోగమిస్తోందని తెలిపారు. గత ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రధానికి రేవంత్ ట్వీట్ చేశారు. ఆ వివరాలు.. రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన కేవలం రెండు రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకూ ఉచిత వైద్యం అనే రెండు హామీలను అమలు చేశాం. గత 11 నెలలుగా ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా మహిళలు బస్సుల్లో ప్రయాణించారు. ఫలితంగా, వారికి రూ.3,433.36 కోట్లు ఆదా అయ్యాయి. మహిళలకు ఉచిత విద్యుత్తు అందుతోంది. 200 యూనిట్ల వరకూ ఇళ్లకు ఎటువంటి చార్జీలు

(మిగతా 2వ పేజీలో)



# చొరబాటుదార్లను తరిమికొట్టాలి

అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ వ్యాఖ్యలు

రాంచీ: అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ వివాదాస్పద మరోసారి వ్యాఖ్యలు చేశారు. జార?ండ్ నుంచి చొర బాటుదారులను తరిమికొట్టాలని అన్నారు. లేకపోతే రాష్ట్రంలో హిందువుల జనాభా మరో 20 ఏళ్లలో సగానికి పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జార?ండ్‌లో జేఎంఎం కూటమి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం చొరబాట్లను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవడానికి హిందువులంతా ఐక్యంగా ఉండాలని కోరారు. శనివారం పాలాములో బీజేపీ ఎన్నికల ప్రచార సభలో హిమంతబిశ్వ శర్మ ప్రసంగించారు. ఆయన జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సహ%-%ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. చొరబాటుదార్లను బయటకు వెళ్లగొట్టడానికి, హిందువులను కాపాడడానికి ఈ ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు. జార?ండ్‌లో పలు ప్రాంతాల్లో హిందువుల జనాభా ఇప్పటికే భారీగా తగ్గిపోయిందని గుర్తుచేశారు.

# సక్సెస్‌ఫుల్‌గా సదర్ సమ్మేళనం

**అందంగా అలంకరించిన దున్నపోతులపై యువత కేరింతలు**

**పశువులకు, యాదవులకు ఉన్న అనుబంధాన్ని తెలియజేసేవే సదర్ వేడుకలు**

**ప్రతి ఏటా వైభవోపేతంగా సదర్ సమ్మేళనం నిర్వాహణ... వందలాదిగా పాల్గొంటున్న యువత**

**సదర్ వేడుకలకు ముఖ్య అతిథులుగా కార్పొరేటర్లు అనిల్ యాదవ్, సిద్దాల లార్డ్స్ బీరప్ప, దోమలపల్లి రాజ్‌కుమార్**









బాలాపూర్, వార్త మిర్రర్ : దీపావళి పండుగ సందర్భంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ దాసరి నారాయణరావు కాలనీ , లక్ష్మీనరసింహ హిల్స్ కాలనీ , మిథిలా నగర్ కాలనీ , జిల్లెల్లగూడ వివేకానంద చౌరస్తాలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ,జిల్లేలగూడ పాత గ్రామంలో , బడంగ్ పేట మున్సిపల్ పాతగ్రామంలో జరిగిన దున్నపోతుల సయ్యాట సదర్ సమ్మేళన కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప గారు , దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవుల చరిత్ర వారి స్వచ్ఛత గురించి కొనియాడడం జరిగింది . దున్నలను అందంగా తీర్చిదిద్దిన యజమానులకు గొల్ల రుమాలతో సన్మానించి మెమొంటోల్లను అందజేయడం జరిగింది ఈ దున్నపోతుల సయ్యాట సదర్ కార్యక్రమంలో జిల్లెల్లగూడ శ్రీ మత్స్య వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ డైరెక్టర్ శ్రీ దేవనమోని శ్రీనివాస్ యాదవ్ కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ మేకల యాదగిరి, స్థానిక నాయకులు భీమరాజు బిక్షపతి , దయానంద్ ముదిరాజ్ , గుమ్మా రామకృష్ణ యాదవ్ , ఐతరాజు వెంకటేష్ , ముక్కాముల లక్ష్మణ్ యాదవ్ , జక్కుల గోపాల్ యాదవ్ , బయ్య వేణు ముదిరాజ్ జక్కుల సుధాకర్ యాదవ్ , బక్కతట్ల కృష్ణ యాదవ్ , పొతరాజ్ గోపి యాదవ్ , బక్కతట్ల నరసింహ యాదవ్ , కడారి శ్రీశైలం యాదవ్ , మంటిపల్లి ఒగ్గు సంతోష్ యాదవ్ , అచ్చిని జంగయ్య కురుమ , బచ్చనమోని రమేష్ యాదవ్ బచ్చనమోని కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్ వల్లబోజు గోపీనాథ్ , రామకృష్ణ ముదిరాజ్ లు పాల్గొన్నారు












# ఫోర్త్‌సిటీకి మెట్రో



తొలిదశ మెట్రోరైలు ప్రపంచంలోనే పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో నిర్మించిన అతిపెద్ద ప్రాజెక్టు. ఐదు కారిడార్లలో 76.4 కిలోమీటర్ల రెండోదశ మెట్రోరైలు ప్రాజెక్టు నిర్మాణానికి అంచనా వేసిన రూ.24,269 కోట్లలో తెలంగాణ ప్రభుత్వం వాటా రూ. 7,313 కోట్లు (30 శాతం) కాగా, కేంద్ర ప్రభుత్వం వాటా రూ.4,230 కోట్లు (18 శాతం), జపాన్ ఇంటర్నేషన్ కోఆపరేషన్ ఏజెన్సీ (జైకా), ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ), న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డీబీ) మొదలైన ఆర్థిక సంస్థల వాటా రూ.11,693 కోట్లు (48 శాతం), మరో 4 శాతం అంటే రూ.1,033 కోట్లను పీపీపీ విధానం ద్వారా సమీకరిస్తారు.

**ఫోర్త్‌సిటీ మెట్రో కనెక్టివిటీకి రూ.8 వేల కోట్లు**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించిన ఫోర్త్ సిటీ మెట్రో కనెక్టివిటీ లైన్ కోసం అనేక ఆకర్షణీయ ఫీచర్లతో వినూత్న రీతిలో డీపీఆర్ తయారు చేస్తున్నట్లు పురపాలక శాఖ తెలిపింది. ఈ కొత్త లైన్ డీపీఆర్ మినహా మిగిలిన ఐదు కారిడార్లకు సంబంధించిన డీపీఆర్‌ను త్వరలోనే కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని అధికారులు తెలిపారు. ఫోర్త్ సిటీ మెట్రో కనెక్టివిటీకి సుమారు రూ.8,000 కోట్లు అవసరమవుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. దీంతో మొత్తం రెండో దశ ప్రాజెక్ట్ కు అయ్యే వ్యయం దాదాపు రూ.32,237 కోట్లు (రూ.24,237 కోట్లు ం రూ. 8,000 కోట్లు)గా అవుతుంది.

**కొత్త హైకోర్టును కలుపుతూ..**

మెట్రో రైల్ రెండో దశ డీపీఆర్‌ల రూపకల్పనపై సీఎం రేవంత్ రెడ్డి కొద్ది రోజుల క్రితం పురపాలక శాఖ సీనియర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్‌ఏఎంఎల్) ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి మెట్రో రెండో దశ కారిడార్‌ల అలైన్‌మెంట్, స్టేషన్లు, ఇతర ముఖ్యమైన ఫీచర్లు తదితర అంశాల గురించి ప్రెజెంటేషన్ ఇచ్చారు. హెచ్‌ఎండీఏ కోసం సిద్ధం చేస్తున్న సమగ్ర మొబిలిటీ ప్లాన్ (సీఎంపీ) ట్రాఫిక్ అధ్యయన నివేదిక తరువాత డీపీఆర్‌లకు తుదిరూపం ఇచ్చారు. మెట్రో మార్గాల్లో ట్రాఫిక్ అంచనాలను సీఎంపీతో క్రాస్%-%చెక్ చేయాల్సి ఉంటుంది. కేంద్రానికి డీపీఆర్‌లను సమర్పించడానికి ఈ అధ్యయనం తప్పనిసరి. దీంతో మెట్రో అలైన్‌మెంట్‌లు, స్టేషన్లు ఇతర అంశాలపై పూర్తిస్థాయిలో సర్వే చేసి, నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేశారు. ఆ డీపీఆర్‌లకు సీఎం ఆమోదం తెలిపారు. కాగా గతంలో ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశంలో నిర్ణయించిన ప్రకారం ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్ ను ఇప్పుడు ఆరామ్‌ఘర్, 44వ నెంబర్ జాతీయ రహదారి (బెంగళూరు హైవే)లోని కొత్త హైకోర్టు ప్రాంతం మీదుగా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకునేలా ఖరారు చేశారు.

**ఐదు కారిడార్‌ల అలైన్‌మెంట్‌లు ఇలా..**

కారిడార్ -4 (ఎయిర్‌పోర్ట్ మెట్రో కారిడార్): నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు దాదాపు 36.6 కి.మీ. ఎల్‌బీ నగర్, కర్మన్‌ఘాట్, ఒవైసీ హాస్పిటల్, డీఆర్‌డీఓ, చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, ఆరామ్‌ఘర్, న్యూ హైకోర్టు, శంషాబాద్ జంక్షన్ ద్వారా జాతీయ రహదారి మీదుగా ఈ మార్గం ఉంటుంది. ఇది నాగోల్, ఎల్‌బి నగర్, చంద్రాయన్ గుట్ట వద్ద ఉన్న అన్ని మెట్రోలైన్‌లకు అనుసంధానం చేయబడుతుంది. 36.6 కి.మీ పొడవులో 35 కి.మీ పిల్లర్ల మీద (ఎలివేటెడ్ ), 1.6 కి.మీ మార్గం భూగర్భంలో వెళ్తుంది. విమానాశ్రయం వద్ద భూగర్భ స్టేషన్ ఉంటుంది. ఈ మార్గంలో మొత్తం 24 స్టేషన్లు ఉంటాయి

కారిడార్ 5: రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుంచి కోకాపేట నియోపోలిస్ వరకు వరకు ఈ మార్గం ఉంటుంది. బయోడైవర్సిటీ జంక్షన్, ఖాజాగూడ రోడ్, నానక్ రామ్ గూడ జంక్షన్, విప్రో సర్కిల్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట నియోపోలిస్ వరకు నిర్మిస్తారు. ఇది మొత్తం పిల్లర్లపైనే ఉండే ఎలివేటెడ్ కారిడార్. ఇందులో 8 స్టేషన్లు ఉంటాయి.

కారిడార్ 6 (ఓల్డ్ సిటీ మెట్రో): ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణ గుట్ట వరకు ఇది ఉంటుంది. ప్రస్తుతం జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకు ఉన్న గ్రీన్ లైన్ పొడిగింపుగా 7.5 కి. మీ మేర నిర్మించబడుతుంది. ఓల్డ్ సిటీలోని మండి రోడ్, దారుల్‌షిఫా జంక్షన్, శాలిబండ జంక్షన్, ఫలక్‌నుమా మీదుగా ప్రయాణిస్తుంది. ఈ కారిడార్ సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్ నుంచి 500 మీటర్ల దూరం నుంచి వెళ్తున్నప్పటికీ చారిత్రక ప్రాముఖ్యత కారణంగా ఆ పేర్లనే స్టేషన్లకు పెట్టాలని నిర్ణయించారు.

ఈ రూట్‌లో ఉన్న రోడ్లను విస్తరిస్తారు. రోడ్డు విస్తరణ, మెట్రో అలైన్‌మెంట్‌లో దాదాపు 1100 ఆస్తులు ప్రభావితమవుతాయి. ప్రభావితమైన 400 ఆస్తులకు ఇప్పటికే నోటిఫికేషన్‌లు జారీ చేశారు. ఈ మార్గంలో దాదాపు 103 మతపరమైన, వారసత్వ, ఇతర సున్నితమైన నిర్మాణాలు ఉన్నాయి. వాటన్నింటికీ తగిన ఇంజినీరింగ్ పరిష్కారాలు చూపుతారు. మెట్రో పిల్లర్ స్థానాల సర్దుబాటు ద్వారా ఆ నిర్మాణాలకు నష్టం కలుగకుండా చూస్తామని అధికారులు తెలిపారు. ఈ కారిడార్ దాదాపు 6 స్టేషన్లతో పూర్తి ఎలివేటెడ్ మెట్రో.

కారిడార్ 7: ముంబై హైవేపై రెడ్ లైన్ పొడిగింపుగా నిర్మించబడుతోంది. ప్రస్తుతం ఉన్న మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి పటాన్‌చెరు వరకున్న 13.4 కి.మీ ఈ మెట్రోలైన్ ఆల్విన్ క్రాస్ రోడ్, మదీనాగూడ, చందానగర్, బీహెచ్‌ఈఎల్, ఇక్రిసాట్ మీదుగా వెళ్తుంది. ఇది దాదాపు 10 స్టేషన్లతో ఉండే పూర్తి ఎలివేటెడ్ కారిడార్.

కారిడార్ 8: విజయవాడ హైవేపై ఎల్.బి నగర్ నుంచి ప్రస్తుతం ఉన్న రెడ్ లైన్ పొడిగింపుగా హయత్‌నగర్ వరకు 7.1 కి.మీ మేర ఈ లైన్ నిర్మిస్తారు. ఈ లైన్ చింతలకుంట, వనస్థలిపురం, ఆటోనగర్, ఆర్టీసీ కాలనీ మీదుగా వెళుతుంది. ఇది కూడా పూర్తిగా ఎలివేటెడ్ కారిడార్. ఈ లైన్‌లో 6 స్టేషన్లు ఉంటాయి.



## కార్తీక పూజలకు యాదాద్రి టెంపుల్ సిద్ధం.. నెల రోజులపాటు ప్రత్యేక పూజలు

### - కార్తిక మాసోత్సవాలు ప్రతిరోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

యాదాద్రిలక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్రంలో నవంబర్ 2 నుంచి డిసెంబర్ 1 వరకు కార్తీక మాసోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు సందర్భంగా యాదగిరిగుట్ట ఆలయ అధికారుల కీలక నిర్ణయం తీసుకున్నారు. వ్రతాల నిర్వహణ సంఖ్య పెంచుతున్నట్లు ప్రకటించారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం గంటల వరకు గంటకో బ్యాచ్ చొప్పున మొత్తం ఆరు బ్యాచ్‌లతో సత్యనారాయణ వ్రతాల కు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్తీక పౌర్ణమి రోజున ఏకంగా 8 బ్యాచ్‌లతో వ్రతాలు చేయించనున్నారు. అయితే కార్తీక మాసం శనివారం(02-11-2024) నుంచి ప్రారంభం అవుతుంది. ఇది దామోదర మాసం కనుక 'కార్తిక దామోదర' అనే నామంతో స్మరణ చేస్తారు. సూర్యోదయానికి ముందే బ్రహ్మ మూహుర్తంలో అభ్యంగన స్నానమాచరిస్తారు. ఈ నెలలో వెలిగించే దీపం శుభకరం అని నమ్మకం. నవంబరు 02వ తేదీన ప్రారంభమయ్యే ఈ కార్తీక మాసం డిసెంబరు 02వ తేదీ సోమవారం పోలిస్వర్గంతో కార్తీక మాసం పూర్తవుతుంది.

## సంస్కృతి సాంప్రదాయానికి సదర్ పండుగ ప్రతీక శ్రీకృష్ణ యాదవ సంఘం భువనగిరి పట్టణ అధ్యక్షులు మర్రి పాండు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 9 వ తేదీన భువనగిరి పట్టణ కేంద్రంలో వినాయక చౌరస్తాలో జరగబోయే సదర్ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు శ్రీకృష్ణ యాదవ సంఘం భవనగిరి పట్టణ అధ్యక్షులు మర్రి పాండు సదర్ సమ్మేళనానికి యాదవ సోదరులు వేలాదిగా భువనగిరి పట్టణ కేంద్రానికి తరలిరావాలని సదర్ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరారు శ్రీకృష్ణ యాదవ సంఘం భువనగిరి పట్టణ అధ్యక్షులు మర్రి పాండు




## నేడే చండూరు పట్టణ కేంద్రంలో నల్లగొండ జిల్లా సగర సంఘం ఎన్నికలు అధ్యక్ష రేసులో హేమా హేమీలు ఉత్కంఠం రేపుతున్న సగర సంఘం ఎన్నిక

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి ( గణేష్ సాగర్)

చండూరు పట్టణ కేంద్రంలో శిలా అనసూయ శంకర్ రావు గార్డెన్స్ లో జరిగే నల్లగొండ జిల్లా సగర సంఘం ఎన్నికలు జరగనున్నాయి అధ్యక్ష రైసులో ప్రముఖులు సగర జాతికి సేవ చేయాలనే సంకల్పంతో పోటీలో ఆరుగురు ఉన్నట్లు తెలుస్తుంది ముగ్గురు మధ్య తీవ్ర పోటీ జరగచ్చని సగర సంఘం నాయకుల ద్వారా తెలుస్తుంది, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శి లు మాత్రమే ఓటు వేయాలంటున్న ఎన్నికల ఇన్చార్జులు సగర సంఘం సభ్యత్వం ఉన్న అందరూ ఓట్లు వేసి ఎన్నుకోవాలంటున్న కొందరు సభ్యులు, గ్రామ కమిటీలు ఎన్నుకున్న తర్వాతనే జిల్లా కమిటీని ఎన్నుకోవాలంటున్న మరి కొంతమంది నాయకులు సమస్యలు ఏమైనా ఉంటే రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ గారిని అడిగి సమస్యలు పరిష్కరించుకోవాలంటున్న సంఘం నాయకులు, నల్లగొండ జిల్లా సగర సంఘం ఎన్నికల సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ రాకతో సమస్యలు పరిష్కారం అయితాయని ఆశిద్దాం.! ఎన్నికల ఇన్చార్జిలుగా పనిచేస్తున్న ఎన్నికల కన్వీనర్ లక్ష్మణ్ సాగర్, ఎన్నికల కో కన్వీనర్ గా కల్లెట్ల చిన్న మారయ్య సాగర్, గంట కృష్ణ సాగర్, గంట రాములు సాగర్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా సగర సంఘం ఎన్నికలు సగర సంఘం నాయకులు పాల్గొని శాంతియుతంగా జిల్లా అధ్యక్షుడిని కమిటీని ఎన్నుకోవాల్సిందిగా కోరారు



## సంస్థాన్ లో శిథిలావస్థలో ఉన్న పురాతన కట్టడాల మరమ్మతులకు నిధులు కేటాయించాలి

### - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరిన మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ ఈ సందర్భంగా మంత్రిగారిని శాలువాతో సత్కరించి సంస్థాన్ నారాయణపురం గ్రామంలో ఎంతో ప్రసిద్ధి చెందిన, ఏక్ మినార్, ఫలక్ నామ, గ్రామ ముఖ ద్వారాలు, మదర్ సావు గుట్ట, గ్రామానికి గుర్తింపునిచ్చిన పురాతన కట్టడాలు శిథిలావస్థలో ఉన్నాయని వాటిని మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా శిథిలావస్థలో ఉన్న పురాతన కట్టడాలకు పూర్వవైభవం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తానని అన్నారు కోమటిరెడ్డి హామీతో సంతోషం వ్యక్తం చేశారు మునుగోడు నియోజకవర్గం మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి రహీం షరీఫ్

# కుటుంబ సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి,

### ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,



శంషాబాద్ వార్త మిర్రర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం శంషాబాద్ మండల పరిధిలోని శ్రీ పద్మావతి ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినకుటుంబ సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ కుల వివరాలనుఈ సర్వేలో సేకరిస్తామని అన్నారు.సర్వే నిర్వాహకు అవసరమైన అన్యుమరేటర్, సూపర్వైజర్లను గుర్తించివారికి అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు .గ్రామ. మండల, జిల్లాస్థాయి అధికారులను ఎంపిక చేయాలని. సిఆర్పి గెస్ట్, టీచర్ల సేవలను వినియోగించు కోవచ్చని తెలిపారు. నవంబర్ 6 నుంచి సర్వే పారం లభించాలని, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు,రేషన్ కార్డ్, ధరణి పాసుపుస్తకాలు కుటుంబ దగ్గర ఉంచుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. అధికార యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేన విజయవంతంగా చేపట్టాలని సూచించారు. నిర్వహించే ఇంటింటి సర్వేకు అధికారులు సన్నద్ధం కావాలన్నారు. సర్వే నిర్వహించిన ఇళ్లకు స్టిక్కర్ అంటించాలన్నారు సర్వేను ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్య ఆధార్ రేషన్ కార్డు భూముల సమగ్ర వివరాలు దగ్గర ఉంచుకునే విధంగా కార్యకర్తలు ప్రజలకు వివరించాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి,షాద్నగర్,ఎమ్మెల్యేశంకర్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ జిల్లా చైర్మన్ తీగల అనిత రెడ్డి,చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామిన భీమ్ భరత్, గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కుల గణనతోనే ప్రతి ఒక్కరికి న్యాయం.

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.



కల్వకుర్తి నవంబర్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కుల గణన సర్వేతోనే ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నాడు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ గతంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జూడో యాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన చేపడుతానని చెప్పిన వాగ్దానం లో భాగంగా తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కుల గణన రాహుల్ గాంధీ ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కుల గణన చేసి తీరుతామని ముందడుగు వేశామన్నారు. ఈ కుల గణన లతో ప్రతి ఒక్కరికి సమన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గణన చేయాలని ఉద్దేశంతో నవంబర్ 6 నుంచి 30 లోపు పూర్తి చేయాలని సంకల్పంతో ఉందన్నారు. సర్వేలో భాగంగా 75 ప్రశ్నలు అడుగుతారని కుటుంబ సభ్యుల పేర్లు, మతం, కులం ,వయసు, మాతృభాష, రేషన్ కార్డు, నెంబర్ ఆధార్ కార్డు నెంబర్, వృత్తి, ఉద్యోగ, ఆదాయం భూములు ఇల్లు లోన్లు, గురించి ఇన్ఫర్మేషన్ అడుగుతారని తెలియజేశారు ఎలాంటి డాక్యుమెంట్స్ ఫొటోలు తీసుకోరని సర్వే టైంలో కుటుంబ యజమాని ఒకరు ఉంటే సరిపోతుంది అని తెలియజేశారు. ఈ సమావేశంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,ఫుట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ మండల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ లో 30 చౌక ధరల దుకాణాలకు డీలర్ల నియామకనికి దరఖాస్తులు

### ఈనెల 4 నుండి దరఖాస్తులు



మిర్యాలగూడ నవంబర్ 2:- (వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని ప్రజా పంపిణి వ్యవస్థ కింద సుమారు 30 చౌక ధరల దుకాణాలకు డీలర్ల నియామకానికి ఆయా కేటగిరీ వాళ్లు ఈ నెల 4 నుండి 18 సాయంత్రం 5 లోపు సంబంధిత మండల తహసిల్దార్ కు దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ కోరారు. విలేఖరులకు విడుదల చేసిన ప్రకటనలో దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు రూ.250 రూపాయలు డిడి రెవిన్యూ డివిజన్ మిర్యాలగూడ పేరున తీసి డిడి ప్రతిని, నివాస, కుల, విద్యార్హత ధృవీకరణ పత్రాలు జతపర్చి ఏ కేటగిరీ కింద దరఖాస్తు చేస్తున్నారో పేర్కోణాలని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మండలంలోని ఎస్టీ కీ కేటాయించిన కిష్టాపురం, సీత్యాతండా, జంకుతండలు , ఓసిలకు రాయినిపాలెం, మిర్యాలగూడ పట్టణం బాపూజీనగర్ ఓసి, శాంతీనగర్ బిసి, బంగారుగడ్డ ఓసి మహిళ, మాడ్గులపల్లి మండలం చెరువుపల్లి-2 ఓసి మహిళా, గజలపురం బిసి, కన్నేకల్ ఓసి, అడవిదేవులపల్లి మండలం మోల్కచర్ల బిసి, నిడమానూరు మండలం బంకాపూర్ ఓసి, ఎంజి క్యాంపు ఓసి మహిళా, మార్తివరిగూడెం బిసి మహిళా, అనుముల మండలం పాలెం ఓసి, చింతగూడెం 3ఎస్సి, పెద్దవూర మండలం పిన్నవూర ఎస్సి, తిరుమలగిరి సాగర్ మండలం తిరుమలగిరి- 2ఓసి, ఆల్వాల బిసి మహిళ, జమ్మన్నపేట ఎస్టీ, త్రిపురారం మండలం సత్యనారాయణపురం బిసి, గంటారావు క్యాంపు ఓసి, బడాయిగడ్డ ఎస్టీ, వస్రంతండా ఎస్టీ, త్రిపురారం - 2 బిసి, కంపాసాగర్ ఓసి, వేములపల్లి మండలం రావులపెంట ఓసి, తిమ్మారెడ్డిగూడెం ఎస్సి, దామర చర్ల మండలం కొండ్రాపోల్ ఓసి, పర్తు నాయక్ తండా ఎస్టీలకు రిజర్వ్ చేసినట్టు తెలిపారు. వ్రాత పరీక్ష మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తారని 80 మార్కులు, మౌఖిక పరీక్షకు 20 మార్కులుంటాయని తెలిపారు. కనీసం 32 మార్కులు సాధించిన వారిని 1: 5నిష్పత్తిలో నియమిస్తామని తెలిపారు.

## ధన్వంతరి భగవానుడు క్షీర సాగరం నుండి అమరమైన అమృతం తో ఉద్భవించాడు

### - ధన్వంతరి పూజ దైవిక శక్తిని ప్రసాదిస్తుంది ఇది మోక్షం యొక్క అంతిమ లక్ష్యానికి దారితీస్తుంది



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

హయత్ నగర్ లో వివేకానంద మెడికల్ సెంటర్ ప్రాంగణంలో నెలకొల్పిన ధన్వంతరి ఆలయంలో నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు, జిల్లాల నుండి మెడికల్ సెంటర్ వచ్చే పేషెంట్ లు కూడా ధన్వంతరిని ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తారు ఈ సందర్భంగా ధన్వంతరి యొక్క చరిత్రపై మీ ముందుకు దేవతలు మరియు రాక్షసులచే సముద్రాన్ని మథనం చేస్తున్నప్పుడు ధన్వంతరి భగవానుడు క్షీరసాగరం నుండి అమరమైన అమృతంతో ఉద్భవించాడు. ఆయుర్వేద పితామహుడిగా పరిగణించబడే అతను అంతిమ వైద్యుడు మరియు అత్యంత దయగల దేవుడు. అతని పూజ మానవుల అన్ని బాధలను తొలగిస్తుంది. ధన్వంతరి పూజ యొక్క ప్రయోజనాలు:ఈ పూజ అన్ని రకాల శారీరక రుగ్మతల నుండి బయటపడటానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది.ఈ పూజ మానవులలో తేజము మరియు శక్తి స్థాయిని పెంచుతుంది.ఇది అన్ని రకాల మానసిక భయాలు మరియు బాధలను తొలగిస్తుంది, ఇది స్పష్టమైన ఆలోచన ప్రక్రియకు దారితీస్తుంది.ఏ రకమైన దీర్ఘకాలిక మరియు నయం కాని వ్యాధి అయినా ఈ పూజతో నయమవుతుంది.ఈ పూజ దైవిక శక్తిని ప్రసాదిస్తుంది, ఇది మోక్షం యొక్క అంతిమ లక్ష్యానికి దారితీస్తుంది.. సేకరణ వార్త మిర్రర్ జిల్లా ప్రతినిధి గొల్లూరి గణేష్ సాగర్



## నాగోల్ సదర్ సమ్మేళనంలో పాల్గొన్న: బద్దం ధనుంజయ్ గౌడ్

### - సంస్కృతి సాంప్రదాయానికి సదర్ పండగ ప్రతీక.! చింతల కిరణ్ కుమార్ యాదవ్

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

నాగోల్ లో సదర్ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు అఖిలభారత యాదవ మహాసభ వైస్ ప్రెసిడెంట్, నాగోల్ యాదవ సంఘం అధ్యక్షులు చింతల కిరణ్ కుమార్ యాదవ్, చింతల సురేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త కొత్త రఘు గౌడ్, కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా బద్దం ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ పాడి పరిశ్రమ ఉపాధి పొందుతున్న యాదవులు పశువుల సంతతి పెరగడానికి మూలాధారమైన దున్నపోతులను పవిత్రంగా చూడటం ఈ సదర్ సమ్మేళనం ప్రత్యేకత అని అన్నారు సదర్ సమ్మేళనంలో పాల్గొన్న అతిధులకు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నత అధికారులు ఎల్ బి నగర్ ఏసీపీ , నాగోల్ సీఐ, ఎస్ఐలు యాదవ సంఘం నాయకులు, నాగోల్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## ఏడవ వార్డులోని సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

కల్వకుర్తి నవంబర్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మున్సిపాలిటీ పట్టణంలోని ఏడవ వార్డు నందు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిటీ.యు ఫ్.ఐ.డి.సి నిధుల ద్వారా సీసీ రోడ్డు సీసీ డ్రైన్లు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ సహకారంతో మంజూరు చేయించిన నిధుల ద్వారా జరుగు సీ.సీ డ్రైన్ పనులను ఈరోజు బృంగి ఆనంద్ కుమార్, మరియు మున్సిపల్ చైర్మన్ సత్యం, కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు మొదలు పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, వర్కాల భాస్కర్ రెడ్డి, చిన్న రామి రెడ్డి గారు శ్రీధర్ రెడ్డి గారు చంద్రకాంత్ రెడ్డి, రాహుల్,దొడ్డి రవి,దున్న సురేష్,నవీన్,రియాజ్, సుబ్బు,పెద్దయ్య, రమాకాంత్ రెడ్డి, షమీం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మండల అభివృద్ధి కోసం ఎంపీ డి.కె అరుణ ను కలిసిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కోడ నవంబర్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కోడ మండల అభివృద్ధి కోసం ఎంపీ అరుణ కలిసి మండల కేంద్రము లో రోడ్డు డివైడర్ లేనందున తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న సందర్భంగా మండల ప్రధాన రహదారికి 3 కిలో మీటర్ల డివైడర్ తో కూడిన పోర్ లైన్ ను ఏర్పాటు చెయ్యమని ముచ్చర్లా జనార్దన్ రెడ్డి తో పాటు మండల అధ్యక్షుడు ఆంజనేయులు ఎంపీ ని కోరడం జరిగింది. వెంటనే స్పందించి నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ నీ ఎస్టిమెంట్ కోసం పంపడం జరిగింది.అదే విధంగా పలు గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను ఎంపి తో మాట్లాడటం జరిగింది.వాటికి సంబంధించిన అధికారులతో మాట్లాడి సమస్యలను తొందరలో నే పరిష్కారం చేస్తానని ఎంపీ అరుణ చెప్పడం జరిగింది.విశ్వకర్మ స్కీమ్ అప్లై చేసుకున్న లబ్ధిరాలకు వెంటనే లబ్దిదారులకు అందేలా చూడాలి అని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ గారితో ఫోన్ లో మాట్లాడటం జరిగింది.రైతులు కరెంట్ ట్రాన్స్ఫర్ ల కోసం డి. డి.లు కట్టిన 6 నెలలు అవుతున్నా రైతులకు ఇంకా ట్రాన్స్ఫార్మర్లు అందలేదు అని కరెంట్ నాగర్ కర్నూలు జిల్లా ఏ.సి తో మాట్లాడి వెంటనే రైతులకు ట్రాన్స్ఫార్మర్లు అందించాలి అని తెలియజేశాడు. నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా పరిష్కరించడానికి పోరాడతానని తెలియజేశారు.



# కార్తీక మాసం రోజున శివమాల శివ స్వాములు

**– శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగొని సతీష్ కుమార్ గౌడ్**

**– *41* రోజుల పాటు శివ స్వాములు, అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం**

ఎల్బీనగర్, 2 నవంబర్ బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ లో గల శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ మల్లికార్జున భక్తి సమాజం ఆధ్వర్యంలో కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం లోని శివ స్వాములు అందరికీ శివ మండల మహాదీక్ష ప్రారంభించి శివమాల ధారణ శివ గురు స్వామి ముద్ద గొని సతీష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శివమాలలు ధరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లోని శివ స్వాములు, అయ్యప్ప స్వాములు నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని, శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉచితంగా సన్నిధానం, భిక్ష, మాల ధారణ, బట్టలు వేయించి 41 రోజులు దీక్ష అయిన తర్వాత శ్రీశైలం యాత్రకు శివయ్య కరుణా కటాక్షాలతో తీసుకెళ్తామని సతీష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. ఓం నమశ్శివాయ హర హర మహాదేవ్, శివ మాల ధారణ కోసం శివ తత్వం పెంచడమే మా జీవిత లక్ష్యం మా సంకల్పమని తెలంగాణ రాష్ట్ర శివ స్వాముల అధ్యక్షులు, సాహెబ్ నగర్ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ ముద్దగొని సతీష్ కుమార్ గౌడ్ తెలిపారు.



# విద్యార్థినికి ఓరిజినల్ సర్టిఫికెట్లు ఇప్పించిన న్యాయవాది సుంకర నరేష్

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్ 01: ఇంటర్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్స్ పూర్తి చేసి నెలలు గడుస్తున్నా తన్నేరు అంజలి అనే విద్యార్థినికి ఓరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్న కళాశాల యజమాన్యం నుంచి హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ శనివారం సర్టిఫికెట్లు ఇప్పించారు.రాంపల్లికి చెందిన తన్నేరు అంజలి 2022–24 సంవత్సరంలో తార్నాక ఐ.ఎస్.ఓ కాలేజీ లో ఇంటర్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్స్ పూర్తీ చేసింది.నాటి నుంచి ఆమెకు సంబంధించిన ఓరిజినల్ స్టడీ సర్టిఫికెట్లు తిరిగి ఇవ్వమని సదరు కాలేజీ యాజమాన్యాన్ని కోరినప్పటికీ ప్రభుత్వం నుండి వారికీ రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించలేదన్న సాకుతో ఓరిజినల్ సర్టిఫికెట్లను ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యం ఇబ్బంది పెడుతున్నారు.హైకోర్టు న్యాయవాది,వెన్నెల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుంకర నరేష్ నిరంకుశత్వపు పోకడలు అవలంభిస్తున్న కాలేజీలపై హైకోర్టులో కేసు వేసి పోరాడి విద్యార్థులకు అండగా నిలబడుతున్న విషయం తెలుసుకున్న ఆమె కాళోజి యూనివర్సిటీలో డిగ్రీ కోర్స్ చేయాలంటే సర్టిఫికెట్స్ ఇవ్వాల్సిన చివరి తేదీ బుధవారం కావడంతో ఆయనను ఆశ్రయించింది.ఈ విషయమై ఉన్నతాధికారులతో కాలేజీ యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థినికి శనివారం ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇప్పించారు.ఈ సందర్భంగా విద్యార్థిని సంతోష వ్యక్తం చేస్తూ సుంకర నరేష్ చేస్తున్న సేవలు యువతరానికి ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి నర్సింగ్ రావు,న్యాయవాది అరుణ్ పాల్గొన్నారు.



# మానవ సేవే-మాధవ సేవగా భావించిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్.

**- నాలుగేళ్లలో నాలుగు కోట్లు ఖర్చు పేదలకు సేవ చేయడమే ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం- చైర్మన్ దశరథ్ నాయక్**

కల్వకుర్తి.కడ్తాల్ నవంబర్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:-జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నాలుగేళ్ల క్రితం ఒకరితో మొదలై లక్షల మందికి చేరింది.మొదటి విడత కరోనా కాలంలో ట్రస్ట్ సేవలుజర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఈ పేరు వింటే చాలు పేద ప్రజల గుండెల్లో కొండంత బలం చేకూరుతుంది.తమకు ఆపద వస్తే ఆదుకోవడానికి, తమ కుటుంబానికి కనీసం ధైర్యం చెప్పడానికి ఒక ట్రస్ట్ ఉందనేది పేద ప్రజల ప్రగాఢ నమ్మకం. బడుగు బలహీన వర్గాల కోసం ట్రస్ట్ చేసిన సేవలు అన్ని ఇన్ని కావు. 2019 –2020 సంవత్సరంలో కరోన మహమ్మారి దేశాన్ని గడగడలాడించింది. దీనితో జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించి పోవడం జరిగింది. దేశవ్యాప్తంగా పూర్తిగా లాక్ డౌన్ నడుస్తున్న సమయంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ప్రజలకు తాను ఉన్నానని భరోసాను కల్పించింది.కరోనా మహమ్మారిపై ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రచార రథం.ట్రస్ట్ ఆధ్వర్యంలో హెల్త్ సేవలు శానిటైజర్ మాస్కులు పంపిణీ చేయడం జరిగింది.ట్రస్టు ఆధ్వర్యం లో క్రికెట్ పోటీలు అంతేకాదు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్రీడాకారులకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందించడం జరిగింది. పేదింటి ఆడపిల్లకు పెళ్లి చేయడమే భారంగా మారుతున్న ఈ రోజుల్లో జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆడపడుచు వివాహానికి 20 ఒక్క వేల రూపాయలతో పాటు మేనమామ కట్నం కింద ఒక పట్టు చీరను ట్రస్టు ద్వారా అందిస్తుంది ట్రస్టు ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు రూ"5000 ఆర్థిక సాయం ట్రస్టు ద్వారా అందించడం జరుగుతుంది ట్రస్టు ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ, దేవాలయాల్లోని బ్రహ్మోత్సవాలకు వివిధ కార్యక్రమాలకు దేవాలయాల్లోని అన్నదాన కార్యక్రమాలకు ఇప్పటివరకు 10 లక్షల రూపాయలు విరాళంగా అందించింది జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్. ద్వారా అందించడం. ఇలా చెప్పుకుంటూ పోతే ఇంతింతై వరుడింతై అన్నట్టు ఒక్కరితో మొదలుపెట్టినటువంటి సేవా కార్యక్రమం నేడు మండలంలోని వేలాది మందికి లబ్ధి చేరుకుంటుంది. నాలుగు సంవత్సరాల వ్యవధిలోనే మండలంలోని లబ్ధిదారుల కోసం నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేసిందంటే ట్రస్టు ఎంత పటిష్టంగా పనిచేస్తుందో అర్థం చేసుకోవచ్చు. ప్రజలకు ఇన్ని సేవలు చేస్తున్నటువంటి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# గుర్రపు డెక్క తొలగించే మిషన్ ను మున్సిపల్ అధికారులకు అందజేయాలని

**-మీర్పేట్ మున్సిపల్ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో చెరువులను సందర్శించిన సబితా ఇంద్రారెడ్డి**



వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. నవంబర్ 2 == మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని చందన చెరువు, మంత్రాల చెరువు, పెద్ద చెరువులను మున్సిపల్ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో సందర్శించిన అనంతరం,..చెరువులలో హైసింతు పెరుగుతుందని, దుర్వాసన వెదజల్లుతుందని, చెరువు చుట్టుపక్కల కాలనీవాసులు దోమలు వివిధ రకాల క్రిమి కీటకాలతో నానా ఇబ్బందులు పడుతారన్నారని, మలేరియా డెంగ్యూ వంటి వివిధ వ్యాధులు దారి తీస్తున్నాయని తెలియజేస్తూ.. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని చందన చెరువు, మంత్రాలు చెరువు, పెద్ద చెరువు వంటి మూడు చెరువులలోని నీటి పరిశుభ్రత తొలగించే యంత్రాన్ని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రజల ఆరోగ్య దృక్పథం మరియు ప్రజల సౌకర్యం కోసం అందించవలసిందిగా కోరుచు హెచ్ఎండిఎకు లేఖ రాసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ చెరువులో పెరిగిన గుర్రపు డెక్క ను తొలగించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేశారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అదేవిధంగా ఓపెన్ జిమ్ లో పరికరాలను మరమ్మతులు వెంటనే చేయించాలని ఆదేశించారు. రోజు వారి కార్యక్రమంలో భాగంగా వందల మంది ప్రజలు వాకింగ్ చేయడానికి వస్తుంటారని వారికి కనీసం వసతులు కల్పించాల్సిన బాధ్యత మున్సిపాలిటీ అధికారులు వహించాలని సూచించారు. అదేవిధముగా చెరువులను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి మీర్పేట్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, డి ఈ వెంకన్న, ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత, నాయకులు బోయపల్లి శేఖర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిద్దాల భరత్, రమన్, జంగయ్య, సోషల్ మీడియా కన్వీనర్ వీరు రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఏఐటీయూసీ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 02

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని జయశ్రీ గార్డెన్స్ లో ఈనెల 12వ తేదీన జరిగే ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు.శనివారం రోజున చౌటుప్పల్ లోని సిపిఐ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఇమ్రాన్ మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ముంబై మహానగరంలో ఆవిర్భావించిన భారతదేశ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు.నాటి నుండి నేటి వరకు కార్మికుల కోసం అనేక సంక్షేమ చట్టాలు సాధించిన ఘనత ఏఐటీయూసీ కే దక్కుతుందన్నారు. బ్రిటిష్ కాలం నాటి నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వాటిని మార్చేసి 4 లేబర్ కోడ్ లుగా మర్చి కార్మికుల పైన దాడి చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని కార్మిక నాయకులకు, కార్యకర్తలకు కార్మిక చట్టాలతో పాటు హక్కులు, బాధ్యతలు పై రాజకీయ చైతన్యం పెంచడానికై ఈ నెల 12.11.2024 మంగళవారం రోజున జయశ్రీ గార్డెన్స్ లో జరిగే శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్ సివిల్ సప్లై అమాలి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగల్ల శంకరయ్య, ఏఐటియుసి మండల అధ్యక్షులు టంగుటూరి రాములు, నాయకులు ఎర్ర యాదయ్య, ఆరుట్ల నరేష్, బి సత్తయ్య, శ్రీశైలం,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



మందమర్రి నవంబర్ 2: వార్త మిర్రర్ ప్రతినిధి

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా వరి కీ మద్దతు ధర నిర్ణయించి, రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలలో కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే క్రమంలో తేమ, తప్ప, తాలు ఇతర అంశాలలో పాటించవలసిన జాగ్రత్తలను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, వరి కోత సమయంలో హార్వెస్టర్ నిర్వాహకుల సమన్వయంతో పని చేయాలని, ఆర్పిఎం 18 నుండి 20 వరకు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, గోదాములు, టార్పాలిన్లు, గన్నీ సంచులు, తూకం, తేమ యంత్రాలు, ధాన్యం క్లీనర్లు, ఇతర అన్ని సదుపాయాలతో సిద్ధంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు తరలించే సమయంలో రవాణా, ఎగుమతి దిగుమతిలో హమాలీల నిర్వహణ ఇతర అంశాలపై పర్యవేక్షించాలన్నారు. రైస్ మిల్లులలో రిజిస్టర్లను స్పష్టంగా నిర్వహించాలని, రైస్ మిల్లర్లతో ఒప్పందాల ప్రక్రియ పకడ్బంధీగా ఉండాలని తెలిపారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందిస్తుందని, ఈ క్రమంలో సన్నరకం, దొడ్డురకం వడ్ల సేకరణకు వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లర్లలో ధాన్యం అధికంగా ఉన్న సమయంలో గోదాములలో నిల్వ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, వర్షాభావ పరిస్థితులలో రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 15 రోజులలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అనంతరం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర బలహీన, అన్ని వర్గాల అభ్యున్నతికి సరైన నిర్ణయాలు తీసుకొని అవసరమైన ప్రణాళికలు తయారు చేసి అమలు చేసేందుకు సర్వే చేపట్టబడుతుందని తెలిపారు. జిల్లాలలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించి, శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎన్యుమరేషన్ బ్లాక్ లను కేటాయించి, కుటుంబాల వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అధికారులు, క్షేతస్థాయి బృందాలు సమన్వయంతో పని చేసి, ఎన్యుమరేషన్ లో తలెత్తే సమస్యలను పరిష్కరించాలని, వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని, కేటాయించిన బ్లాక్ లో అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, సర్వే సమయంలో కుటుంబంలో ప్రతి ఒక్కరి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఒక వేళ వ్యవసాయ భూమి కలిగి ఉన్నట్లయితే ధరణి పాస్ పుస్తకం అందుబాటులో ఉంచుకునేలా తెలియజేయాలని, ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి, అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు. నవంబర్ 6 నుండి 18 వరకు గుర్తించిన ఇండ్ల నుండి పూర్తి సమాచారాన్ని సేకరించాలని, నవంబర్ 19 నుండి 27 వరకు సేకరించిన వివరాలను నిర్ణీత నమూనాలో నమోదు చేయాలని, నవంబర్ 27 నుండి 29 వరకు వివరాలను పునః పరిశీలించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో గుర్తించబడిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను దాదాపు ప్రారంభించడం జరిగిందని, కేంద్రాలకు అవసరమైన యంత్రాలు, పరికరాలు అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా నియమించిన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందించడం జరిగిందన్నారు. జిల్లాలో సర్వే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పట్టణ ప్రజల ఏ సమస్యను మున్సిపల్ కమిషనర్ పరిష్కరించడం లేదు

**- మహిళా కాంగ్రెస్ కౌన్సిలర్లు అనిత, నాగలక్ష్మి**

మిర్యాలగూడ నవంబర్ 2:- (వార్త మిర్రర్ ప్రతినిధి) పట్టణంలోని ఏ సమస్యను మున్సిపల్ కమిషనర్ పరిష్కరించడం లేదని కాంగ్రెస్ కౌన్సిలర్లు పందిరి అనిత, కొమ్మన నాగలక్ష్మిలు మున్సిపల్ సమావేశాన్ని బహిష్కరించారు. శనివారం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనిత మాట్లాడుతూ తన వార్డులోని సీతారాంపురంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని ఎన్ని సార్లు కమిషనర్ ఎండీ. యూసుఫ్ దృష్టికి తీసుకు వచ్చిన ఫలితం దక్కలేదని పొద్దున లేవగానే కుక్కలు, కుక్కలు కరుస్తున్నాయని ఫోన్ల మీద ఫోన్లు వస్తున్నాయని ఆమె వాపోయారు. తనదేమి లేదని కౌన్సిల్ ఆమోదిస్తే కుక్కల నివారణ చర్యలు చేపడతామని కమిషనర్ పేర్కొన్నారు. నివారిస్తామని ఎందుకు నివారించలేదని అనిత ఆరోపించారు. అనిత తన ఆవేదనను గట్టిగా వినిపించారు. అదేవిధంగా తన వార్డులో రెవిన్యూ అధికారుల నుండి పట్టా పొందిన స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు మళ్లీ ధృవీకరణ కావాలని చెబుతూ కాలయాపన చేస్తున్నారని కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి ఆరోపించారు. ఒంటరి మహిళ ఆసరా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే భర్త లేడని సర్టిఫికెట్ ఇవ్వలంటున్నారని, భర్త జాడ లేకుంటేనే దరఖాస్తు చేసుకున్న ఇలా ఇబ్బంది పెడతున్నారని ఆరోపించారు. కమిషనర్ వైఖరిని నిరసిస్తూ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు తెలిపి వెళ్ళిపోయారు. సమావేశంలో చైర్మన్ భార్గవ్, కమిషనర్ యూసుఫ్ మాట్లాడుతూ 3 ఈ నెల 6 నుండి జరగనున్న సామాజిక ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల సర్వేకు కౌన్సిలర్లు సహకరించాలని కోరారు. సమావేశంలో టీపిఓ సోమయ్య, టీపిఎస్ అంజయ్య, ఆర్ఓ జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఈహెల్త్ అసిస్టెంట్ జాఫర్, జెఎఓ ధనుంజయలు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీలకు ఇవ్వాలి

**టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు వినతి పత్రం అందజేసిన బీసీ నేత లింగంగౌడ్**

మిర్యాలగూడ, నవంబర్ 2:-( వార్త మిర్రర్)

మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జనాభాలో సగానికి 55 శాతానికి పైగా ఉన్న బీసీలకు అవకాశం కల్పించాలని కోరుతూ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్సీ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ గత 18 సంవత్సరాలలుగా బీసీలకు అవకాశం రావడం లేదని నల్గొండ జిల్లాలో కేవలం ఒకే ఒక సామాజిక వర్గానికి గ్రామస్థాయి నుండి పార్లమెంట్ దాకా ప్రభుత్వ మరియు పార్టీ పదవులు దక్కుతున్నాయని మెజారిటీగా ఉన్న బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుండి నేటి వరకు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్మన్ గా 55 శాతానికి పైగా ఉన్న బీసీలకు అవకాశం రాలేదని ఈ దపా జనరల్ మహిళకు రిజర్వ్ అయినందున బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు.గతంలో రెండుసార్లు జనరల్ స్థానాల్లో అగ్రకులాల వారికి అవకాశం కల్పించడం జరిగిందని.అంతేకాకుండా ఎస్సీలకు ఒకసారి ఎస్టీలకు ఒకసారి అవకాశం కల్పించారు గనుక ఈసారి జనరల్ మహిళలకు కేటాయించినందున జనరల్ మహిళ స్థానంలో బీసీలకు అవకాశం కల్పించి సామాజిక న్యాయం పాటించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



## యంగంపల్లి నుండి తిమ్మానేనిపల్లికి బి.టి రోడ్డు వేయాలి

### మాజీ సర్పంచ్ లంకాల శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్, కల్వకుర్తి 2 కల్వకుర్తి మండల పరిధిలో ఉన్న యంగంపల్లి నుండి తిమ్మానేనిపల్లి వరకు బి.టి రోడ్డు వేయాలని యంగంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లంకాల శ్రీనివాస్డి అన్నారు. ఎంతో మంది రై తులు, వ్యాపారులు, గ్రామస్తులు ఈ రోడ్డుపై రాకపోకలు కొనసాగిస్తున్నారని, వర్షం వచ్చినప్పుడు ఎన్నో ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని ఆయన వాపోయారు. యంగంపల్లి గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాల నుండి ఈ రోడ్డు కోసం చూస్తున్నారని ఆయన అన్నారు. ఈ రోడ్డు వేసినట్లయితే ఇరు గ్రామాల ప్రజలకు ఎంతోగానో ఉపయోగపడుతాయని, కల్వకుర్తి శాసనసభ్యుల ఎ కసిరెడ్డి నారాయణరెడ్డి, స్థానిక ఎం.పి మల్లురవి ప్రత్యేక చొరవ తీసుకొని, త్వరలో 4 కిలోమీటర్ల మేర ఉన్న ఈ రోడ్డును వేయాలని శ్రీనివాసరెడ్డి కోరారు. అలాగే కొట్ర నుండి వచ్చే బైపాస్ రోడ్డు ను యంగంపల్లి గ్రామ రోడ్డుకు అనుసందానం చేయాలని ఆయన కోరారు. శనివారం గ్రామానికి చెందిన బండాల కొండారెడ్డి, తలసాని శ్రీనివాసడ్డి, తలసాని విజయకుమార్రెడ్డి, కె. ఉప్పరి బీమయ్య, చాపమెల కిరణ్, మామిల్లపల్లి బైండ్ల చంద్రయ్య, దండేద్కర్ జహంగీర్, తోటపల్లి రవి, ల కాల మహేశ్ రెడ్డి, మస్కూరి రామస్వామి తదితరులతో కలిసి రోడ్డును మాజీ సర్పంచ్ లంకాల శ్రీ నివాస్ రెడ్డి పరిశీలించారు.

## అతిథి అధ్యాపకులను ఆదుకోండి

### 5 నెలల వేతనాలు చెల్లించాలని ప్రభుత్వానికి వినతి

### జగిత్యాల జిల్లా అధ్యక్షులు గుర్రాల సాయికృష్ణ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిది నవంబర్ 2

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర వ్యాప్తంగా 1654 మంది మరియు జగిత్యాల జిల్లాలో ఐదు నెలలు జీతాలు లేకుండా పనిచేస్తున్న దాదాపు 60 మందిని ఆదుకోవాలని జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గుర్రాల సాయి కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై ఐదు నెలలు గడుస్తున్నా ఇంకా జీతాలు అందుకోకుండా చాలా కష్టాలు అనుభవిస్తున్న అతిది అధ్యాపకులను ఆదుకోవాలి అని మేము ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాం.ఈ సంవత్సరం ఏప్రిల్ మేలో ఎటువంటి జీతాలు రాకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాల బలోపేతానికై విద్యార్థులను అడ్మిషన్ చేయడానికి దాదాపు ఒక నెల రోజులవరకు ప్రతి గ్రామానికి వెళ్ళి ప్రభుత్వ జూనియర్ కళాశాలల బలోపేతానికి మా వంతు కృషి చేయడం జరిగింది. అయినప్పటికీ ఇప్పటివరకు మా వేతనాలపై ఎటువంటి స్పష్టత లేదు. గతంలో మా సమస్యల పరిష్కారానికి మంత్రివర్యులు శ్రీధర్ బాబుకి , ప్రభుత్వ విప్ అడ్లూరు లక్మన్ కి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి చాలా సార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ మా మీద ప్రభుత్వం ఎటువంటి దయ చూపకుండా ఆ వేతనాలు మంజూరు చేయలేదు. ఈ ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానెలకు 42000/- లతో 12 నెలల కన్సాలిడేటెడ్ పే ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి చాలా మార్లు తీసుకెళ్లడం జరిగింది. ఇప్పటికైనా మా పై దయ తలచి మా యొక్క ఐదు నెలల వేతనాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాము అని జగిత్యాల జిల్లా అధ్యక్షులు గుర్రాల సాయికృష్ణ కోరారు.

### బిఎస్సి నర్సింగ్ కి ఎంపికైన నిరుపేద విద్యార్థికి అండగా నిలుద్దాం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 2

జగిత్యాల జిల్లా రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 2022-24 బ్యాచ్ కు చెందిన ఎంపీహెచ్ డబ్ల్యూ విద్యార్థిని రేగుంట వాస్తవ్యులు నిరుపేద కుటుంబానికి చెందిన చందనగిరి రాజేష్, 2 సంవత్సరంలో క్యాన్సర్ కారణంగా తన తల్లి మృతి చెందగా వ్యాధి గ్రస్తుడైన తండ్రికి సేవచేస్తూ చిన్నతనం లోనే కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకొని దాతల ఆర్థిక సహాయంతో అతి కష్టంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఈ చదువుల తల్లి, ఈ విద్యా సంవత్సరం నిర్వహించిన బీఎస్సీ నర్సింగ్ ప్రవేశ పరీక్ష ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో నెగ్గి బిఎస్సి నర్సింగ్ కోర్సుకు మంచిర్యాల ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అడ్మిషన్ కి ఎంపిక కావడం విశేషం..2011-12 విద్యా సంవత్సరంలో ప్రారంభమైన వృత్తి విద్యా కోర్సు ఎంపీహెచ్ డబ్ల్యూ రాయికల్ మండల వ్యాప్తంగా ఎంతో మంది నిరుపేద గ్రామీణ విద్యార్థులకు ప్రాంతీయ మరియు జిల్లా వైద్యశాలల్లో ఏ ఎన్ ఎం ,జి ఎన్ ఎం లుగా మరియు బిఎస్సి నర్సింగ్ కోర్సులకి ఎంతో మందిని ఎంపికయ్యే విధంగా ఈ కళాశాలలో అధ్యాపకులు చక్కటి భోధనను అందిస్తున్నట్టు ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయి. బి రజిత, ఉషారాణి 13 సంవత్సరాలుగా ఇదే కళాశాలలో పనిచేస్తూ ఎంతో మంది గ్రామీణ నిరుపేద విద్యార్థినిలకు ఉపాధితో కూడుకున్న ఎంపీహెచ్ డబ్ల్యూ (%ఖీ%) వృత్తివిద్యా కోర్సు చక్కగా బోధన చేయడం పట్ల జగిత్యాల డీఐఈఓ డా. శ్రీ వేంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపల్ శ్రీ జిందం రాజేష్ మరియు సహఉపన్యాసకులు వీరిరువురిని, బి.ఎస్సీ నర్సింగ్ కోర్సుకి ఎంపికైన కుమారి సి. ఎచ్ భావనను అభినందించారు.ఇంతటి ఉన్నత విద్యా లక్ష్యాన్ని మరియు కష్టాలన్నింటిని అధిగమించి సాధించిన ఈ అమ్మాయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో తన తండ్రి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలా లేదా భావి విద్యాభ్యాస జీవితం కొనసాగించాలా అనే తన నిస్సహాయ పరిస్థితుల్లో దాతలేవరైనా పెద్ద మనసుతో ఆర్థిక సహాయ సహకారాలను అందించి తన కుటుంబానికి, విద్యాభ్యాసానికి అండగా నిలుస్తారని ఈ చదువుల తల్లి అందరిని సవినయంగా అభ్యర్థిస్తుంది.



### నిరుపేద ప్రజలందరికీ పెన్షన్స్ రేషన్ కార్డ్స్ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### సిపిఎం పార్టీ నాయకులు గోశిక స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 02

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో నిరుపేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గోశిక స్వామి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్చిస్తూ సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ 10 వార్డు మహాసభ లోకమోని మల్లేశం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా గోశిక స్వామి మాట్లాడుతూ ఆరు హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేనటువంటి పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామని మోసం చేశారు. 15 సంవత్సరాల నుండి రేషన్ కార్డు రానటువంటి నిరుపేదలు చాలామంది ఉన్నారు అర్హులైన ప్రజల అందరికీ రేషన్ కార్డులు పెన్షన్ రానటువంటి పేదలకు పెన్షన్లు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన కమిటీ కార్యదర్శిగా కందగట్ల ఆనంద్, సహాయ కార్యదర్శులుగా కలకుంట్ల శివ,లోకముని మల్లేశం, కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గోశిక కరుణాకర్,గోశిక అంజయ్య, మలికి ముత్యాలు, గుర్రం బాలయ్య, జల్ల శ్రీను, గజ్జల రాజు,కమిటీ సభ్యులుగా గోశిక సుమతి, దీప అలివేలు, చింతల మధుసూదన్ రెడ్డి,కందగట్ల లలిత, తదితరులు పాల్గొనడం జరిగింది..

## పెళ్ళిలలో వింత పోకడలు నలిగి పోతున్న మధ్యతరగతి ప్రజలు

### ఖర్చులు తగ్గించుకోండి

### స్తోమతకు మించిపోతే మిగిలేది అప్పులే

### వివాహాలను సులభతరం చేద్దాం

### ఫొటోగ్రాఫర్ల కోసమే పెళ్లి అన్నట్టు వింత

### వివిధ బ%శీ%గిమాల్లో పోజులు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 2

వివాహ తంతులో జరిగే ఆడంబరాలకు సామాన్య మధ్య తరగతి ప్రజలు ఆర్థికంగా పతనం అవుతున్నారు. మానసికంగా క్రుంగి పోతున్నారు. స్తోమతకు మించిన ఖర్చులు చేసి అప్పుల పాలవుతున్నారు. కేవలం ముఖ పరిచయం ఉన్న అందరిని వేల సంఖ్యలో పిలవడం (పిలిచిన వారికి ఎవరు వచ్చారో కూడా గమనించే తీరిక ఉండదు. అటెండ్ అయిన వారికి 6 నెలల తరువాత అసలు సదరు పెళ్లికి వెళ్ళమని కూడా గుర్తుండదు) ప్రొద్దున పెళ్లి అయితే, స్నానం కూడా చెయ్యని ,చెమట కంపు తో, అపరిశుభ్రంగా ఉన్న వ్యక్తులు, అర్ధ రాత్రి వంట చేసి, దానికి విందు అని పేరు పెట్టి, ప్రొదున వడ్డించడం..రాత్రి పెళ్లి అయితే సీన్ రివర్స్ అంతే ఎంగేజ్మెంట్ పేరుతో పెళ్ళి అంత ఆర్భాటం చేయడం. (కాబోయే వధూవరులను,పెళ్లి కాకుండానే, ఒక చోట కూర్చోపెట్టి, ఆహ్వానితులకు అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించమనడం. )పెళ్లి కాకుండానే ప్రీ వెడ్ ఫోటో షూట్ అని సినిమా లెవెల్లో వింత, సామాజిక స్పృహ లేని భంగిమల్లో కాబోయే పెళ్లి కొడుకు,పెళ్లి కూతురు ఫొటోస్ కి పోజ్. ఇంకా ఆ ఫొటోస్ (కొన్ని ఇంటిమేట్ వి) కూడా పెళ్లి తంతులో భాగంగా పెద్ద టీవీ స్క్రీన్ పైన ప్రదర్శించడం. పనికిమాలిన మంగళస్థానం పేరున అమ్మాయిని నడి బజారులో కూర్చోబెట్టి అందరి ముందు తలస్నానం చేయించడం ఏమిటి నీతిమాలిన సాంస్కృతి. ఈమధ్య చిన్నపిల్లలను సైతం వధూవరులుగా అలంకరించి నడి బజార్లో మంగళ స్థానాలు చేయడం, స్టేజీల పైన కూర్చోబెట్టి ఆర్భాటాలు చేసి వారికి చిన్నప్పటినుండే పెద్దరికం కట్టబెట్టడం చూస్తుంటే ఇది ఒక వింత ఆచారంగా భావించాల్సి వస్తుంది. దేశంలో ఎక్కడలేని ఈ వింత సంస్కృతి ఈమధ్య మన తెలుగు రాష్ట్రాల్లో పెరిగిపోతున్నది. దీన్ని రాబోవు తరాలు తగ్గించు కోవలసిన అవసరం ఎంతైనా ఉంది. పెళ్లి కోసం లక్షల రూపాయలు ఖర్చు పెట్టిన డెకరేషన్ 10 గంటల్లో, ఇంకో ఫంక్షన్ ఉంటే పీకి పారేయడం.ఫొటోస్ నచురల్ గా, తీయకుండా ఫోటోగ్రాఫర్ కోసమే పెళ్లి చేసుకున్నట్టు, వాడు చెప్పిన వింత భంగిమల్లో పోజ్ ఇచ్చి ఫోటోల పరమార్ధం లేకుండా పోయింది.(ఫోటోగ్రాఫర్ బిల్ కూడా లక్షల రూపాయలు) పెళ్లి బట్టలకు కూడా లక్షల రూపాయలు ఖర్చు చేసి, జీవితంలో మళ్ళీ ఇంకో ఫంక్షన్ కి వాడకుండా, డబ్బు వృధా చేయడం భోజనాల పేరుతో, సమయంతో నిమిత్తం లేకుండా, అల్పాహారం, చాట్ , 20 రకాల స్వీట్స్, 50 రకాల వంటకాలు, 10 రకాల ఫ్రూట్స్ , 5 రకాల డిసెర్ట్స్ (ఇవన్నీ జీవితంలో ఎన్నడూ తిననట్టు, ఆహుతులు, అన్ని తినే ప్రయత్నం చేయడం ఒక వింత.(భోజనం ఖర్చు కూడా లక్షల రూపాయలు) పెళ్లి తంతు తరువాత కిలోమీటర్ క్యూలో నిలబడి, స్టేజి ఎక్కి, మొక్కుబడిగా అక్షింతలు, వధూవరుల నెత్తిన చల్లి, వాటిని బూట్లు తొడుకున్న కాళ్లతో తొక్కి, ఫొటోస్ కి పోజ్ ఇవ్వడం (ఆ ఫొటోస్ జీవితంలో ఎవరికి చూసే తీరిక కూడా ఉండదు), అనే ప్రక్రియ కూడా ఆక్షేపనీయం పెళ్లి జరిపించే పంతుళ్ళ మాటలను, శ్లోకాలను పట్టించుకోకుండా, కెమెరామాన్లు, వీడియో గ్రాఫర్ల భంగిమల కోసం జరుగుతున్న తంతు ఒక చిత్రాతి విచిత్రం.డీజే మ్యూజిక్ అనే పేరుతొ, చెవులు, మెదడు భరించలేని అత్యంత భయంకరమైన శబ్దంతో, అర్థం పర్థం లేని సినిమా పాటలు కర్ణ కఠోరంగా పాడే ఆర్చేస్ట్రా బృందం (వీళ్లు కూడా భయంకరమైన సౌండ్ లెవెల్స్ మైంటైన్ చేస్తారు).ఇంకా మెహె%శీ%ది అని సంగీత్ అని, బాచిలర్ పార్టీ అని పనికిమాలిన ఈవెంట్స్ మద్యంతో కూడిన విందైతే, హాజరు 110%(బందు మిత్ర సపరివారంగా అనే ఆహ్వానాన్ని సీరియస్ గా పాటిస్తారు).ఒక పెగ్గు కెపాసిటీ వాడు 3 పెగ్గులు, 3 పెగ్గుల కెపాసిటీ వాడు 10 పెగ్గులు లాగేస్తారు. తదనంతరం పెళ్ళికొడుకు ఇంటి వద్ద సత్యనారాయణ స్వామి వ్రతం అండ్ రిసెప్షన్.పూజ పవిత్రత మంట కలుపుతూ, మాంసాహార వంటలతో, మళ్ళీ పెళ్లి నాటి ప్రహసనం రిపీట్ .ఇంకా హనీమూన్ అనే కార్యక్రమం కోసం ప్యాకేజీ టూర్స్(ఇది కూడా లక్షల్లో). ఇక గిఫ్ట్స్ పేరుతో వచ్చే పనికిమాలిన వస్తువులను ఏమి చేసుకోవాలో అర్థం కాదు.అందుకని పగ తీర్చుకొనేందుకు రిటర్న్ గిఫ్ట్ పేరుతో ప్లాస్టిక్ డబ్బాలు, పచ్చడి సీసాలు వగైరా ఇవ్వడం.పైన చెప్పినవన్నీ మధ్యతరగతి వారు, తాహతు కి మించి, ఈ మధ్య విపరీతంగా పాటిస్తు, అప్పుల పాలవుతున్నారు.ఈ అనాలోచిత విధానాలు ఒకరిని చూసి మరొకరు అనుసరిస్తూ, ఎదుటివారి ఆడంబరాలను చూసి మేము సైతం అని అప్పులు చేసి బంధువర్గాలకు మొక్కుబడిగా ఫోన్చేసి మేము పిలిచాము అని చాటింపు చేసుకొని,ఇతర ముఖ్యమైన పనుల వల్ల ఫంక్షన్ కి వెళ్ళని వారితో కక్షలు పెంచుకోవడం ఎక్కడి సంస్కృతి? అందుకే మన ఆడంబరాలకు ఇతరులను ఇబ్బంది పెట్టడం మానుకుందాం ముఖ్యమైన ఫంక్షన్లకు మాత్రమే బంధువులందరిని ఆహ్వానిద్దాం చిన్న చిన్న ఫంక్షన్లను కుటుంబంలోనే చేసుకుందాం..సర్వేజనా సుఖినోభవంతు.

తిరుమల శంకర్ వార్త మిర్రర్ ప్రతినిధి

## కొమ్మేపల్లి గిరిజన గురుకులంలో థాంక్యూ సీఎం సార్ ప్లకడ్ లతో విద్యార్థులు

### డైట్ కాస్మోటిక్స్ చార్జీలు పెంచినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు

దేవరకొండ నవంబర్ 02 వార్త మిర్రర్:తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన గురుకులాల్లో ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులందరికీ ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచింది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కొమ్మేపల్లి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల%డ%కళాశాల ప్రిన్సిపాల్ యేకుల రఘుపతి. దేవరకొండ మండలం కొమ్మేపల్లి గిరిజన గురుకులంలో (బాలురు)శనివారం నాడు డైట్ కాస్మెటిక్స్ చార్జీలు పెంచినందుకు గాను పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్లకార్డులతో విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ యేకుల రఘుపతి మాట్లాడుతూ పెంచిన చార్జీలతో రాష్ట్రంలో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది అనిచార్జీల పెంపు విషయంలో కమిటీ ప్రతి పాదనను యథాతథంగా అమలు చేయడంపై సంబంధిత అధికారులు హర్షం వ్యక్తం చేశారు అని ఆయన అన్నారు.అదేవిధంగా దీపావళి రోజు రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచుతూ జీవో ఎం.ఎస్ నెంబర్ 9ని విడుదల చేసింది అని రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులందరికీ ఇదే అసలైన దీపావళి పండుగ అని ఆయన తెలిపారు. చార్జీలు



పెరగడంతో ఇకపై హాస్టళ్ల విద్యార్థులు అర్థాకలితో అవస్థలు పడే అవసరంలేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో డైట్, కాస్మొటిక్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచడంతో పాఠశాల కళాశాలలో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని ఇందులో భాగంగానే గిరిజన గురుకుల (బాలుర)పాఠశాల కళాశాల విద్యార్థులు "థ్యాంక్యూ సీఎం సార్" అనే ప్లకార్డులు పట్టుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా సమాధుల పండుగ

మందమర్రి నవంబర్02: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానం వెనుకల గల , క్రైస్తవ స్మశాన వాటికలో సమాదుల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు.తమ కుటుంబాలకు చెందిన పెద్దల సమాధులను పూలతో అలంకరించి,క్రొవ్వొత్తులను వెలిగించి మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్ధనలు నిర్వహించారు. సి.యస్.ఐ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చర్చి పాస్టర్ రెవ.జెర్మియా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం భక్తి గీతాలు ఆలపించి బైబిల్ ఏపఠించారు.ఈ కార్యక్రమంలో వివిధ చర్చి లకు చెందిన మత గురువులు,పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



### పోస్టాఫీస్ నూతన భవన నిర్మాణానికి కృషి

#### -పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ -

మందమర్రి నవంబర్ 2: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలో పోస్ట్ ఆఫీస్ నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు శనివారం పట్టణంలోని సింగరేణి అద్దె భవనంలో కొనసాగుతున్న పోస్ట్ ఆఫీస్ ను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి అద్దె భవనంలో కొనసాగుతున్న పోస్ట్ ఆఫీస్ శిదిలావస్థకు చేరిందని,కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో ఉద్యోగులు,కార్యాలయానికి వివిధ సేవల కోసం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని వెంటనే కేంద్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులతో మాట్లాడి నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.అలాగే పట్టణంలోని రైల్వే స్టేషన్లో రిజర్వేషన్ కౌంటర్ స్టేషన్ పశ్చిమ వైపు ఉండడంతో ప్రయాణికులు టికెట్ కొనుగోలు చేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రిజర్వేషన్ కౌంటర్ ను స్టేషన్ తూర్పు ప్రాంతం వైపు ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేసి ప్రయాణీకుల ఇబ్బందులు తీరుస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ అధికారి సుధాకర్ గౌడ్, సిబ్బంది జాఫర్, మల్లేష్, వెంకటేష్, సుధాకర్, అఖిల్ వంశీ లతోపాటు కాంగ్రెస్ నాయకులు బండి సదానందం యాదవ్,మంద తిరుమల్ రెడ్డి,ఎండి పాషా, ఇసాక్, జావిద్ లు పాల్గొన్నారు.

## బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

### - పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కు వినతిపత్రం



మందమర్రి నవంబర్ 2: వార్త మిర్రర్ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో బీసీ లకు ఇచ్చినటువంటి హామీల్లో భాగంగా వెంటనే రాష్ట్రంలో బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని జాతీయ బిసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో పద్మనాయక గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ప్రజా సంఘాల, బీసీ సంఘాల లతో సమగ్ర కులగణనకై జరిగిన సమావేశంలో ఈ మేరకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ, రాష్ట్రం లో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, రాబోయే ఐదేళ్లలో బీసీ లకు లక్ష కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నామినేట్ పదవులలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, చట్టం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో, ఉన్నత విద్యల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచి, వాటిని ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరించాలని, ఈడబ్ల్యూసి రిజర్వేషన్లను రాష్ట్రంలో ఉపసంహరించుకోవాలని కోరారు.



## ఎన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం.... త్వరలో

## తెరవనున్న తార్నాక జంక్షన్....గ్రేటర్ హైదరాబాద్

## నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 2.... గత కొన్నేళ్లుగా మూసి ఉన్న తార్నాక చౌరస్తా ను తెరిపించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పలు దపాలుగా పోలీస్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.దీనిపై స్పందించిన అధికారులు తార్నాక జంక్షన్ వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,వాహనదారులకు జరిగే మేలు, తెరవాలంటే ఎలాంటి సమస్యలు తీసుకోవాలని విషయాలపై ఆరా తీసి త్వరలోనే తార్నాక జంక్షన్ ను తెరిచేందుకు చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తార్నాక డివిజన్ కాలనీ వాసులు డిప్యూటీ మేయర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న ట్రాఫిక్ యు టర్న్ సమస్యలు మోక్షం లభిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.



## టీం పంచముఖి ఆధ్వర్యంలో స్వీట్ బాక్సుల పంపిణీ

మందమర్రి నవంబర్ 2: వార్త మిర్రర్ ప్రతినిధి

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని టీం పంచముఖి ఆధ్వర్యంలో స్వీట్ బాక్సులు పంపిణీ చేశారు. శనివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలో పారిశుద్ధ విధులు నిర్వహిస్తున్న కార్మికులకు స్వీట్ బాక్స్ లు అందజేశారు. ఈ సందర్భంగా పంచముఖి ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణకాంతచార్యులు మాట్లాడుతూ వెలుగుల పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. దీపావళి పర్వదినం సందర్భంగా పారిశుధ్య కార్మికుల కుటుంబాలలో తీపిని నింపాలనే లక్ష్యంతో వారికి స్వీట్ బాక్స్ లు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీం పంచముఖి సభ్యులు రాజు,అనిల్,అంజి, శ్రావణ్,సాయి,ప్రణీత్ లు పాల్గొన్నారు.



## చిన్నారి వైద్య సహాయం నిమిత్తం ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 2

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతి పూర్ గ్రామానికి చెందిన మంత్రి రాజ్ కుమార్ కొడుకు మంత్రి హనీశ్విత్ (7) గుండె లో రంధ్రం సమస్య తో భాదపడుతుండగా వారి ఆరోగ్య పరిస్థితిని,ఆర్థిక స్థితిని పాక్స్ చైర్మన్ ముత్యం రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం 1 లక్ష 35 వేల రూపాయల ఎల్ఓసి ని శని వారం రోజు హనిశ్విత్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నివాసంలో అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్. ఎల్ఓసి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కి హనీశ్విత్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ముత్యం రెడ్డి, లక్ష్మణ్, మనోజ్ తదితరులు ఉన్నారు.



## వై టి పి ఎస్ నిర్మాణ పనుల ప్రగతిపై సమీక్ష చేయనున్న డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క

మిర్యాలగూడ నవంబర్ 2:- (వార్త మిర్రర్ ప్రతినిధి) -మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రగతిని సమీక్షించేందుకు రాష్ట్ర డిప్యూటీ సిఎం, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్డు భవనాల, సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు ఈ నెల 3న స్టేషన్ సందర్శించనున్నారని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుండి బయలు దేరి దామరచర్లకు మధ్యాహ్నం 1:15 గంటలకు చేరుకుంటారని ఆయన తెలిపారు. 1:20 గంటల నుండి 100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం యూనిట్ పరిశీలన, పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తిలకించి అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు.



## ఢిల్లీని చేరుకున్న ఎస్ యు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 2

జాతీయ సాహస శిబిరం 2024 విజయవంతంగా ముగించుకొని హిమాచల్ ప్రదేశ్ ధర్మశాల నుంచి దేశ రాజధాని ఢిల్లీని చేరుకున్నారు. ఢిల్లీలో శౌర్యానికి ప్రతీకగా నిలిచిన ఇండియా గేట్ ను,రాష్ట్రపతి భవన్,పార్లమెంటు,ఎర్రకోటను సందర్శించి సాయంకాలం రైలులో తిరుగు పయన మయ్యారు. శాతవాహన విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఇ మనోహర్ సూచనతో నాలుగవ తారీఖున శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ ను కలవనున్నారు. ఈ జాతీయ సాహస శివరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మాలవత్ అనిల్ కుమార్,వై కుషాల్, ఏంజాలా రాజు, వేణు మాధవ్, తులసీదాస్, సరిత,సంధ్య, ఆకుల అనూష, సుప్రియ, హర్షిత తిరుగు ప్రయాణంలో సోపేత శిక్షణ కార్యక్రమాలను గురించి నెమరు వేసుకున్నారు. శాతవాహన విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల తరఫున కాంటినెంట్ లీడర్ డాక్టర్ పడాల తిరుపతి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఢిల్లీ నుంచి తిరిగి శాతవాహన విద్యాలయాన్ని చేరుకోనున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కలవకుంట రామకృష్ణ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందిస్తూ మరిన్ని సాహసోపేత కార్యక్రమాల్లో పాల్గొని, రాష్ట్రానికి, దేశానికి సమాజానికి, సేవ చేయాలని పేర్కొన్నారు.

## నవంబర్ 5 నుండి 11 వరకు విప్లవ విద్యార్థి అమరవీరుల వర్ధంతి సభలను నిర్వహించండి...పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 2..... ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యూ ) గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గం ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణ ముందు అమరవీరుల వర్ధంతి సభల గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మంద నవీన్ మాట్లాడుతూ విప్లవ విద్యార్థి ఉద్యమ గమనంలో అనేకమంది విప్లవ విద్యార్థి రత్నాలు అమరులయ్యారన్నారు.ఈ నెల 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న విప్లవ విద్యార్థి అమరవీరుల వర్ధంతి సభలను జయప్రదం చేయాలని సీడీఎస్ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడమంగి నాగరాజు పిలుపునిచ్చారు. పీడీఎస్ యు ఆధ్వర్యంలో వర్ధంతి సభల వాల్ పోస్టర్లు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ చూశాల ఆవరణలో శనివారం ఆవిష్కరంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవ విద్యార్థి ఉద్యమ గమనంలో అనేకమంది విప్లవ విద్యార్థి గత్నాలు అమరులయ్యారని చెప్పారు. కామ్రేడ్ జార్జిరెడ్డి ఓయూ కేంద్రంగా అమరత్వం పొందిన తొలినాళ్లలో ప్రగతిశీల భావజాల వ్యాప్తి కోసం ముందుకు




వచ్చిన అంపాల చంద్రశేఖర్ ప్రసాద్ రాజ్యం బూటకపు ఎన్కౌంటర్ పేరుతో హత్య చేసిందని ఆరోపించారు. వారి ఆశయాల కొనసాగింపులో భాగంగా మరింతమంది అమరత్వం పొందాడని గుర్తు చేశారు విప్లవ విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ వర్ధంతి సభలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎ నవీన్ తిగల శ్యామ్, రన్సీ, యశ్వంత్, ఆసిఫ్, సంతోష్, సైదులు, రాము తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వేతో అణగారిన వర్గాలలో సరికొత్త వెలుగు

## సమాజంలో సమానత్వం దిశగా సాటిలేని అడుగు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నవంబర్ 02 వార్త మిర్రర్

కుల గణన సమగ్ర కుటుంబ సర్వే పై నేడు నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై,సమగ్ర కుల గణన ఇంటింటి సర్వే ఆవశ్యకత ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ జిల్లా కాంగ్రెస్ నేతలు కుల గణన చేసే ఎన్రోల్మెంట్ అధికారులతో ప్రతి ఇంటికి గడపకి వెళ్లి చెప్పాల్సిన అంశాల పై ముఖ్య నాయకులకు మరియు కార్యకర్తలకు వివరించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ లినేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ బహిరంగ సభలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసెంబ్లీలో తీర్మానం చేసి ఇచ్చిన హామీని అమలు చేస్తున్నాం అన్నారు.బీసీ సంక్షేమం అభ్యున్నతి పట్ల ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని ఆయన అన్నారు.ఈ సమావేశంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్



పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,నాగర్జున సాగర్ ఎమ్మెల్యే శ్రీ కుందూరు జైవీర్ రెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం,మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలి - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్

పీ.ఏ.పల్లి నవంబర్ 02 వార్త మిర్రర్ :కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉదుమించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. శనివారం నాడు పీ.ఏ.పల్లి మండలం గట్టు నెమలిపూర్ సిపిఎం శాఖ సమావేశం ఈ సమావేశంలో భాగంగా ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అధికారంలోనికి వచ్చిన గత 12 సంవత్సరాల కాలంలో పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైన లౌకికత్వ వ్యతిరేక కార్యకలాపాలను చేపడుతుందన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేసి ప్రజల పైన భారాలు మోపుతుందన్నారు నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో పూర్తిగా విఫలమైందన్నారు మహిళల పైన దళితుల పైన దాడులు జరుగుతున్నప్పటికీ ప్రధాని మోడీ నోరు విప్పకపోవడం బాధాకరమైన అంశం అన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం దాదాపు 8 రాష్ట్రాల ప్రభుత్వాలను అక్రమంగా పడగొట్టిందని రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చేందుకు కుట్ర చేస్తుందన్నారు రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ వచ్చిన ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేస్తానని ఎన్నికల హామీ ఇచ్చి అది పూర్తిస్థాయిలో అమలు చేయని పరిస్థితి ఉందని వారన్నారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ప్రజా సమస్యలపై పార్టీ కార్యకర్తలు నిరంతరం పోరాటాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గట్ నెమలి పూర్ సిపిఎం శాఖ కార్యదర్శి రుద్రాక్షి వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులు సిహెచ్ సత్యనారాయణ సిహెచ్ వెంకట్ రాములు రమేష్ రాములు నాగయ్య అంజయ్య మంగమ్మ గణేష్ కొండల్ వెంకులు భారతమ్మ వెంకులు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి తో భేటీ అయిన ఓయూ వేసి ప్రొఫెసర్ కుమార్ మొలుగారం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 2... తనపై విశ్వాసంతో ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతిగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రొఫెసర్ కుమార్ మొలుగారం కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అంకితభావంతో పనిచేస్తానని... ఉస్మానియా విశ్వవి ద్యాల యాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఇటీవలే నియమితులైన రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, వైస్ ఛైర్మన్ తో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ఉన్నత విద్యారంగం, విశ్వవిద్యాలయాల్లో తీసుకురావాల్సిన సంస్కరణలపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఎలాంటి సిఫార్సులకు తావులేకుండా కేవలం ప్రతిభ, సామాజిక సమీకరణలతో మాత్రమే ఉపకులపతుల నియామకం జరిగిందని వీసీలకు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, ఉన్నత విద్యకు సంబంధించి గడిచిన పదేండ్లలో దెబ్బతిన్న వ్యవస్థలను తిరిగి పునరుద్ధరించి ప్రజల విశ్వాసాన్ని పొందాలని కోరారు. గతంలో విశ్వవిద్యాలయాల ఉపకులపతులను విద్యార్థులు ఏళ్లుగా గుర్తు పెట్టుకునే వారని తిరిగి అలాంటి వాతావరణాన్ని తీసుకురావాలని చెప్పారు. సన్నగిల్లిన విశ్వాసాన్ని తిరిగి పునరుద్దరించటం ద్వారానే వర్సిటీల గౌరవం పెరుగుందని వివరించారు. వర్సిటీల వైస్ ఛాన్స్ లర్లకు ప్రభుత్వ సహకారంతో పాటు పూర్తి స్వేచ్ఛ ఉంటుందని హామీ ఇచ్చారు. విశ్వవిద్యాలయాల స్థితిగతులపై సమగ్ర అధ్యయనం చేసి ప్రమాణాలు పెంచే విధందా చర్యలు చేపట్టాలన్ని ముఖ్యమంత్రి..... అవసరమైతే కన్సల్టెన్సీలను ఎర్పాటు చేసుకుని నివేదిక రూపొందించుకోవాలని సూచించారు. విద్యాసంస్థలు డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని.... విద్యార్థులకు అవసరమైన కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం పాల్గొన్నారు.



## చెరువులను చెరబడుతున్న కబ్జాదారులు హైడ్రా నగరానికే పరిమితమా గ్రామాలకు వచ్చేది ఎప్పుడు:

దేవరకొండ నవంబర్ 02 వార్త మిర్రర్ ::::::

దేవరకొండ మండలం పడమట పల్లి గ్రామపంచాయతీ పరిధిలో పడమటి ఊరకుంటలో అక్రమంగా మట్టి తవ్వకాలు అక్రమంగా కబ్జాలు చేస్తూ.వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ. చెరువును పూర్తిగా కనుమరుగు చేసే ప్రయత్నం చేస్తున్న కబ్జా కోరులు.పడమటపల్లి గ్రామంలో సాగునీరు అవసరాల కోసం కొన్ని చెరువులను ఊటకట్టలను గత ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం జరిగింది.వాటి కోసం కొంత స్థలాన్ని చెరువు శిఖంగా మార్చడం జరిగింది.గత పాలకుల ఎన్నో మాల్ లో కబ్జాలు చేయాలని చూశారు. కబ్జా ఎంతవరకు చేశారో తెలియదు కానీ పూర్తిగా చెరువులో మట్టిని అక్రమ మార్గంలో అమ్ముకొని భారీగా దండుకొని సొమ్ము చేసుకున్నారనేది ముమ్మాటికి నిజం అంటున్నారు గ్రామ ప్రజలు. ఊరకుంట చెరువు విస్తీర్ణం 15 ఎకరాల పైన ఉన్న ప్రస్తుతానికి సుమారు ఐదు ఆరు ఎకరాలు మాత్రమే గ్రామ ప్రజలకు కనబడుతుందని మిగతాది కబ్జాకోరాల్లో చిక్కుకుందని తెలుస్తుంది. ప్రస్తుతానికి ఊరకుంట చెరువు మధ్యలో నిర్మాణ పనులు చేపడుతున్న కొందరు కబ్జాకోరులను చూస్తుంటే వీరికి అడ్డు చెప్పేవారు లేరు అనే విధంగా వ్యవహరిస్తున్న తీరుని అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుందని చెప్పాలి. రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు కనీసం కన్నీటి చూడకుండా ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా మండిపడుతున్న గ్రామ ప్రజలు. ఊరకుంట చెరువును మరిన్ని చెరువులను కాపాడిన యెడల భూగర్భ జలాలు పెరిగి రైతులకు దోహదపడుతుందని రైతాంగానికి నీరు అందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని మరొకమారు గుర్తు చేసుకోవాలని ప్రతి ఒక్కరు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఊరకుంట చెరువుపై దృష్టి సారించి అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపాలని ప్రతి ఒక్కరు కోరుతున్నారు.

## ప్రధానంగా రగులుతున్న స్టీల్ ఫ్లాంట్ సమస్య మీద మీ వైఖరి ఏంటి?



విశాఖపట్న వార్త మిర్రర్ అధికార పర్యటనకు వచ్చిన సీఎం నారా చంద్రబాబు నాయుడు ను నేను సూటిగా ప్రశ్నిస్తున్నా. విశాఖలో ప్రధానంగా రగులుతున్న స్టీల్ ఫ్లాంట్ సమస్య మీద మీ వైఖరి ఏంటి? మీ విధానం ఏంటి చెప్పండి. ఎన్నికల ముందు మీరు చెప్పిన మాటలేంటి? మీరు ఇచ్చిన హామీలేంటి? ఈ రోజు మీరు ప్రభుత్వంలోకి వచ్చాక అక్కడ జరుగుతున్న సంఘటనలేంటి? కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించడం, పండగ సమయాల్లో కూడా వారికి ఇవ్వాల్సిన వేతనాలు ఇవ్వకపోవడం, కొంతమంది విఆర్ఎస్ ప్రకటించడం, మరోపక్క స్టీల్ ఫ్లాంట్ సామర్థ్యాన్ని తగ్గించడం వంటివన్నీ దేనికి సంకేతం? స్టీల్ ఫ్లాంట్ ప్రభుత్వరంగ సంస్థగానే ఉంటుందా లేక ప్రైవేటు పరం చేస్తున్నారా? అనేది తేల్చి చెప్పండి. ఈ విషయంలో ప్రజలను మభ్యపెట్టి వారి మనోభావాలతో ఆడుకోవద్దు. ఉత్తరాంధ్ర సెంటిమెంటుతో, ఇక్కడి ప్రజల మనోభావాలతో రాజకీయం చెయ్యొద్దు.



## సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వీసీ గా నియమితులైన

### ప్రొ. నిత్యానందరావు ను కలిసి సన్మానించిన ఓయూ జాక్ చైర్మన్ కోత్తపల్లి తిరుపతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 2 ....సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వీసీ గా నియమితులైన ప్రొ. నిత్యానందరరావు ను ఓయూ జేఏసీ చైర్మన్ కోత్తపల్లి తిరుపతి కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సాలువాతో సత్కరించారు. అనంతరం కోత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయంను అకడమిక్, పరిశోధన మరియు అభివృద్ధిపరంగా ముందుకు తీసుకు పోవడంలో వీసీ నిత్యానందరావు ఎప్పుడూ ముందంజలో ఉంటారని అన్నారు. ఆధునిక సమాజంలో పెరుగుతున్న సాంకేతికను ఉన్నత విద్య లో ప్రోత్సహించి మంచి ఫలితాలు రాబడుతారని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించదానికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రఘురాం, రంజిత్, శ్రీనివాస్, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.